

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,6 నవంబర్ 2025

8 పేజీలు


# తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతుని, కుటుంబాన్ని ఆదుకుంటాం

- 10 రోజుల తర్వాత బయటకు వచ్చి పనికిమాలిన విమర్శలు చేసిన జగన్
- రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** మోంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతీ రైతుని, ప్రతీ కుటుంబాన్ని ఆదుకుంటామని రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. నూజివీడు టిడిపి కార్యాలయంలో బుధవారం పాత్రికేయులతో మంత్రి పార్థసారధి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నష్టం జరగకుండా ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి, మంత్రులు ,ఎమ్మెల్యేలు,అధికార యంత్రాంగం,కూటమి నాయకులు కార్యకర్తలు తుఫాన్‌కు మూడు రోజుల ముందు నుండి ప్రజలను అప్రమత్తం చేసి, తుఫాన్ తరవాత సహాయక చర్యలు చేపట్టామన్నారు. తుఫానుకు ముందు,తరవాత కూడా అధికార యంత్రాంగం ఎంతో చిత్తశుద్ధితో పనిచేసిందన్నారు.తుఫాన్ కారణంగా జరిగిన పంట నష్టాలు,ఆస్థి నష్టాలను వెంటనే గుర్తించి రైతులకు, బాధిత కుటుంబాలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. మోంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో 1,63,366 హెక్టార్లలో పంటల నష్టం జరిగిందన్నారు.గత సంవత్సర కాలంలో రాష్ట్రంలో తుఫానులు,వరదలు కారణంగా నష్టపోయిన రైతులకు 310.30 కోట్ల రూపాయలు పరిహారంగా అందించామన్నారు. రైతుల పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.

**- 10 రోజులు తర్వాత బయటకు వచ్చి పరామర్శలా ? -**

తుఫాన్ ముందు 10 రోజులు, తరవాత వారంరోజుల వరకు ప్రజలకు కనీసం ప్రజలకు మొఖం కూడా చూపించకుండా బెంగుళూరులో సేదదీరుతున్న వైసిపి నాయకుడు తుఫాన్ పూర్తిగా వెలిసిన తరవాత కలుగులోంచి ఎలుకలాగా బయటకు వచ్చి భీభత్సం చేసి, రైతులు, ప్రజలపై కపట ప్రేమ చూపుతూ, మోంథా తుఫాన్ కారణంగా 15 లక్షల ఎకరాలలో తుఫాన్ నష్టం జరిగిందని, ప్రభుత్వం నష్టాన్ని తక్కువ చేసి చూపిస్తోందని ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మంత్రి పార్థసారధి ఎద్దేవా చేశారు. వైసిపి నాయకులూ 10 మంది, కూటమి పార్టీల నుండి తాను,మరో పది మంది నాయకులూ రాష్ట్రంలో పర్యటించి పంట నష్టాలను పరిశీలిస్తామని,తమ ప్రభుత్వం చెప్పిన లెక్కలు తప్పు రుజువైతే తాము దేనికైనా సిద్ధమని, వైసిపి పార్టీ వాళ్ళు

తరువాయి 2లో..

# క్షీరపురిలో నేషనల్ ఫిలిం ఇన్స్టిట్యూట్‌తో ప్రపంచ కీర్తి

- ప్రారంభోత్సవంలో మంత్రి నిమ్మల రామానాయుడు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** కళలకు,కళాకారులకు పుట్టినిల్లు అయిన పాలకొల్లు (క్షీరపురి)కీర్తి అల్లూరి సీతారామరాజు నేషనల్ ఫిలిం ఇన్స్టిట్యూట్ ఏర్పాటుతో ప్రపంచవ్యాప్తంగా పొందుతుందని రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో నూతనంగా ప్రారంభించిన అల్లూరి సీతారామరాజు నేషనల్ ఫిలిం ఇన్స్టిట్యూట్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ మంత్రి చేగొండి వెంకట హరి రామ జోగయ్య, సంస్థ గౌరవ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ కేఎస్‌పిఎన్ వర్మ తదితరుల నేతృత్వంలో ఆవిర్భవించింది.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో పాలకొల్లుకు ఓ ప్రత్యేక స్థానం ఉందని ఈ కళామతల్లి గడ్డపై నుంచే అల్లు రామలింగయ్య, దాసరి నారాయణరావు,కోడి రామకృష్ణ, రేలంగి నరసింహారావు, ఎస్.ఎస్ రవిచంద్ర, రవిరాజా పినిశెట్టి, చేగొండి అనంత శ్రీరామ్ తదితరులు ఎందరో సినీ పరిశ్రమలో

తరువాయి 2లో..

# ఈ-పంట ఈ- కెవైసి నూరుశాతం పూర్తి చేయాలి

- వట్లూరులో పంట నమోదును పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి



**పెదపాడు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఈ-పంట,ఈ- కెవైసి నమోదు నూరు శాతంపూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు.ఖరీఫ్-2025 సీజన్లో ఈ-పంట సూపర్ చెక్ కార్యక్రమంలో భాగంగా పెదపాడు మండలం వట్లూరులోని వ్యవసాయక్షేత్రంలో ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని కలెక్టర్ వెట్రిసెల్వి బుధవారం అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించి, రికార్డులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా

తరువాయి 2లో..

# గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే ఉపేక్షించేది లేదు

- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరిక



**భీమవరం,మేజర్‌న్యూస్ :** గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, డెకాయ్ ఆపరేషన్లను విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నివారణ చట్టం అమలుపై సంబంధిత కమిటీ సభ్యులతో సమీక్షించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నాగరిక సమాజంలో ఆడ,మగ తారుతమ్యం లేదనిఅన్నారు. పురుషుల కంటే దీటుగా మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని తెలిపారు. అనాగరికమైన గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన,చేయించుకున్న ఉపేక్షించేది లేదని,ఇటువంటి పరీక్షలు చేసినట్లు తెలిస్తే తీవ్ర కఠిన చర్యలు ఉంటాయని

తరువాయి 2లో..

# జిల్లా ఎస్పి శివ కిషోర్‌తో జంగారెడ్డిగూడెం నూతన ఏఎస్పి సుస్మిత భేటీ



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీకె.ప్రతాప్ శివ కిషోర్‌ను జంగారెడ్డి గూడెం అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ)గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన 2023 బ్యాచ్‌కు చెందినసుస్మిత మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఏఎస్పీ సుస్మిత ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్‌కి పూలమొక్కనుఅందజేసి కృతజ్ఞత లు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏఎస్పీ సుస్మితకి జంగారెడ్డి గూడెం పరిసర ప్రాంతాలలో శాంతి భద్రతల పరిస్థితిపై, ముఖ్యంగా ఆ ప్రాంతంలో జరిగే నేరాల నియంత్రణకు తీసుకోవలసిన వ్యూహాత్మక చర్యల

తరువాయి 2లో..

# ముగిసిన ఐ.ఎఫ్.టి.యు రాజకీయ తరగతులు,జనరల్ కౌన్సిల్





**– అధ్యక్షులుగా కె. పొలారి, ప్రధాన కార్యదర్శిగా ఎం వెంకటేశ్వర్లు ఎన్నిక**
**– నాలుగు దశాబ్దాలకు పైగా అవిరళ కృషి చేసిన పి.ప్రసాద్ రిలీవ్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర రాజకీయ తరగతులు ఏలూరులో నవంబర్ 1 నుండి 3వరకు,4వ తేదీన రాష్ట్ర ప్రతినిధుల నిర్మాణ సభ (జనరల్ కౌన్సిల్) జయప్రదంగా ముగిసాయి. వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులకు ఏలూరు నగర కార్మికవర్గం ఘన స్వాగతం పలికి ఆతిథ్యం ఇచ్చారు. ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన జనరల్ కౌన్సిల్ ముగింపులో రాష్ట్ర నాయకత్వంలో మార్పులు, చేర్పులు జరిగాయి. నాల్గున్నర దశాబ్దాల క్రితం ఇదే ఏలూరులో కార్మిక రంగంలోకి అడుగుపెట్టి ఈ రంగంలో విశేష కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు పి. ప్రసాద్ పై విప్లవోద్యమ బాధ్యతలు అదనంగా పడడంతో ఏపీ రాష్ట్ర కార్మికరంగం నుండి ఇదే ఏలూరులో గౌరవ ప్రదంగా కౌన్సిల్ రిలీవ్ చేసింది. ఇప్పటి వరకు ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన కె.పోలారిని అధ్యక్షునిగా, ఉపాధ్యక్షులుగా ఉన్న ఎం వెంకటేశ్వర్లుని ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకుంది. సహాయ కార్యదర్శి కెవీ రమణ ఉపాధ్యక్షులుగా, ఏలూరు జిల్లా నుండి రాష్ట్ర కమిటీ సభ్యులైన బద్దా వెంకట్రావును రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకుంది. సిఐటియు నుండి ఇటీవల ఐ.ఎఫ్.టి.యు.లో చేరిన సీనియర్ నాయకులు బి.సోమయ్య, నిడదవోలు ఇఫ్టూ నాయకులు ఈమని గ్రీష్మకుమార్‌లని రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకుంది. ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర అధ్యక్షులుగా రిలీవ్ సందర్భంగా పి. ప్రసాద్ వీడ్కోలు సందేశాన్ని ఇచ్చారు. తన 52 ఏండ్ల రాజకీయ జీవితంలో నలభై ఐదేండ్లు కార్మిక రంగంలోనే ప్రధానంగా పని చేసి పొందిన విశేష అనుభవ జ్ఞానం ఎన్నటికీ మరిచిపోలేనిదన్నారు.

అనుభవాలు, పాఠాలు, గుణపాఠాలు నేర్పిందని అన్నారు. రాష్ట్ర కమిటీ నుండి రిలీవ్ అవుతున్నా,తాను ఐ.ఎఫ్.టి.యు. జాతీయ ఉపాధ్యక్షుని బాధ్యతలో వున్నాననీ, జాతీయ కమిటీ తరపున ఏపీ ఇఫ్టూ రాష్ట్ర కమిటీకి తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.విశాఖ ప్రెస్ అకాడమీ చైర్మన్ వివి రమణమూర్తికి ఇఫ్టూ జాతీయ కమిటీ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్‌కి జనరల్ కౌన్సిల్ ధన్యవాదాలు తెలిపింది.విలేకర్ల సమావేశంలో యు.వి. ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.వి.రమణ. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సోమయ్య ,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. నాగరాజు,రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే ఉపేక్షించేది లేదు

మొదటిపేజి తరువాయి

హెచ్చరించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తరచూ స్కానింగ్ సెంటర్ లపై డెకాయ్ ఆపరేషన్లను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా రెండు, మూడు కాన్పుల మహిళల లక్ష్యంగా డెకాయ్ ఆపరేషన్లను నిర్వహించాలన్నారు. మూడు స్కానింగ్ సెంటర్స్ రెన్యువల్, ఇంతకుముందే ఏర్పాటుచేసిన నాలుగు స్కానింగ్ సెంటర్లలో మార్పులు చేర్పుల కు అనుమతించడం జరిగిందని తెలిపారు. భీమవరంలో డివిజన్లో 81, నరసాపురం డివిజ న్లో 80మొత్తం జిల్లాలో 161స్కానింగ్ సెంటర్‌లు పనిచేస్తున్నట్లు వెల్లడించారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నివారణ చట్టంపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించేందుకు కళాజా తాలు, సినిమా థియేటర్లలో లఘు నిడివి కలిగిన ప్రకటనలు, రైల్వే స్టేషన్లో వాయిస్ అనౌ న్స్మెంట్లో ద్వారా చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధి కారి మరియు కమిటీ మెంబర్స్ సెక్రటరీ డాక్టర్ బి.గీతా బాయి,మెంబర్లు జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఎం ఎస్ వి ఎస్ బద్రీరాజ్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ విఎస్‌ఆర్‌కె కుమారి,హెల్త్ సూపర్వైజర్ ఏజే సంధాని పాల్గొన్నారు.

### జిల్లా ఎస్‌పి శివ కిషోర్‌తో జంగారెడ్డిగూడెం నూతన ఏఎస్‌పి సుస్మిత భేటీ

మొదటిపేజి తరువాయి

గురించి వివరించారు. జంగారెడ్డిగూడెం ప్రాంతంలో సమర్ధవంతమైన పోలీస్ పాలన అందించేందుకు, క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై పని చేసేందుకు అవసరమైన మార్గదర్శకాలను సుస్మితకి అందించారు. నూతన ఏఎస్పీ సుస్మిత జిల్లా ఎస్పీ సూచనలు, సలహాలను పాటించి, ఆ ప్రాంతంలో సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తానని తెలియచేశారు.

## ముగిసిన జిల్లా కబడ్డీ పోటీలు



**తణుకు,మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు స్థానిక కేకేఆర్ పాఠశాల యందు కబడ్డీ అసోసియేషన్ సభ్యుల మధ్య నిర్వహించారు.అసోసియేషన్ కార్యదర్శి యలమరెడ్డి శ్రీకాంత్ మాట్లాడుతూ జూనియర్,సబ్ జూనియర్ విభాగాలలో బాలురు బాలికలకు వేర్వేరుగా జరిగిన పోటీలలో విజయం సాధించిన సభ్యుల జట్టు కర్నూలు ఈనెల ఏడవ తేదీ నుండి పదవ తేదీ వరకు జరిగే లో నిర్వహించే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బసవ రామకృష్ణ వెంకట్రావు, కృష్ణ హాజరై పోటీలు తిలకించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన జట్లు రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కబడి ఆటగాళ్లు పి శ్రీను,జి శ్రీకాంత్, అభిలాష్, సన్నీ, సాగర్ పోటీలను నిర్వహించారు.

# పెనుమంట్ర సూర్యారావు పేట జగనన్న కాలనీ వాసుల దుస్థితి




**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** చినుకు పడితే చాలు చిత్తడిగా మారిపోయి, నడవడానికి దోవ కానరాని విధంగానిండిపోయిన మురుగుతో సంవత్సరాలనుండి ఇబ్బంది పడుతున్నామని స్థానిక మండలంలోని పెనుమంట్ర పంచాయతీ పరిధిలో ఉన్న సూర్యారావు పేట జగనన్న కాలనీ వాసులు వాపోయారు. వారంతా మా కష్టాలు మీరు పట్టించుకోరా అంటూ స్థానిక పంచాయతీ అధికారుల ఉదాసీన వైఖరి పట్ల ఆవేదన చెందుతు న్నారు.పెనుమంట గ్రామం సూర్యారావుపేటలో రమణ కృష్ణమూర్తి, దంపనబోయిన సుగుణ,తేతలి లక్ష్మి,తదితరులు ఈ కాలనీ పరిస్థితి గురించి వివరించారు.గత ప్రభుత్వంలోని పెద్దలు జగనన్న కాలనీ పేరిట ఇక్కడ సుమారుగా 30 స్థలాలు ఇవ్వగా అందులో 8 ఇల్లు నిర్మించుకొని కాపురాలు ఉంటున్నామని అన్నారు. సుమారుగా రెండు సంవత్సరముల నుండి మాకు పంచాయతీ కుళాయి గాని, కరెంటు స్తంభం గానీ, రోడ్లు గాని లేవని, కనీస సదుపాయాలను కల్పించడంలో అందరూ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు.ఇక్కడ నివాసం ఉంటున్న మేము ఇల్లు అమ్ముకోవాలా,వేరే చోటకి పోవాలో తెలీని నరకం అనుభవి స్తున్నామని అన్నారు. ఇంటి నిర్మాణం కోసం అప్పులు తెచ్చుకుని వడ్డీలు చెల్లించుకుంటూ కట్టుకున్న ఇళ్లకు సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులకి గురి అవుతామన్నారు. కాలనీ మొత్తం వర్షం వస్తే చెరువుని తలపించే విధంగా ఉందని, ఇక్కడ కరెంటు తీగలు ఎక్కడ తెగి నీటిలో పడతాయో అని భయాందోళనలో ఉన్నామని ఇక్కడ వాసులు అంటున్నారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతుని, కుటుంబాన్ని ఆదుకుంటాం

మొదటిపేజి తరువాయి

చెప్పింది తప్పు అయితే కనీసం క్షమాపణకు చెప్పాలని మంత్రి వైసిపి నాయకులను డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం పంట భీమా చెల్లించకుండా రైతులను మోసం చేసిందని,పార్లమెంట్‌లో కూడా దీనిపై చర్చ జరిగిందన్నారు. అసెంబ్లీ సాక్షిగాఆనాడు నారా చంద్రబాబునాయుడు ధర్నా చేస్తే రైతులకు అప్పటికప్పుడు పరిహారం అందించారని ధరకే స్థిరీకరణ పేరుతో గత ప్రభుత్వం రైతులకు చేసిందేమి లేదని, తమ కూటమి ప్రభుత్వం పొగాకు, మామిడి,ఉల్లి, కోకో తదితర రైతులకు 811 కోట్ల రూపాయలు మార్కెట్ ఇంటెర్వెన్షన్ పథకం కింద 811 కోట్ల రూపాయలు అందించామన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు 6 నెలలకు పైగా పెట్టిన బకాయిలు 1670 కోట్ల రూపాయలను తమ ప్రభుత్వం వచ్చిన తరవాత రైతులకు చెల్లించామన్నారు.గత ప్రభుత్వ సమయంలో కేవలం 1.43 లక్షల కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి 7500 రూపాయలు మాత్రమే సహాయం చేసారని, కానీ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని 9. 13 లక్షల మంది కౌలు రైతులు రుణార్హత కార్డులు జారీ చేసి 10వేల రూపాయలు చొప్పున రెండు విడతలలో 20 వేల రూపాయలు అందిస్తామనని మంత్రి పార్థసారథి చెప్పారు. వైసిపి నేత జగన్ మోహన్ రెడ్డి గురివింద కబుర్లు చెప్పి రైతులు, ప్రజలలో అభద్రతాభావాన్ని సృష్టించవద్దని మంత్రి పార్థసారథి హితవు పలికారు.

## క్షీరపురిలో నేషనల్ ఫిలిం ఇన్స్టిట్యూట్‌తో ప్రపంచ కీర్తి

మొదటిపేజి తరువాయి

రాణించాలన్నారు. అటువంటి ఈ ప్రాంతంలో నేషనల్ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు కావడం అభినందనీయం అంటూ నిర్వాహకులను ప్రత్యేకంగా ప్రశంసించారు. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్లో పర్యాటక పరంగా అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇతరులను ఇటువంటి పరిశ్రమ పాలకొల్లుకు రావడం ఎంతోమందికి శిక్షణ ఇచ్చే అవకాశం కలుగుతుంది అన్నారు. ప్రభుత్వం ఈ ప్రాంతంలో గల అంతర్వేది,శ్రీ వాసవి మాత,పంచారామ క్షేత్రాయులైన క్షీర రామలింగేశ్వర స్వామి తదితర ఆలయాలను పర్యాటక పరంగా అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించింది అన్నారు.ఈ ఫిలిం ఇన్స్టిట్యూట్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి రామానాయుడు ఆకాంక్షించారు. మాజీ ఎంపీ జోగయ్య మాట్లాడుతూ పాలకొల్లులో ఫిలిమ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుతో ఎన్నో ఏళ్లనాటి నా కల తీరిందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఫిలిమ్ ఇనిస్టిట్యూట్ వివరాలను వెల్లడించారు. ఈ ఇన్స్టిట్యూట్ ఏర్పాటుకు పెద్ద మనసుతో సహకరిస్తున్న జోగయ్య,గాంధీ భగవాన్ రాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ మాట్లాడుతూ ఇనిస్ట్యూట్ ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, సినీ దర్శకుడు రాజా వన్నెంరెడ్డి , బోనం నరసయ్య, విటాకుల వెంకటరమణ, చవ్వాకుల సురేష్ ,కలిదిండి గణపతిరాజు, వీర పోతన, సుధీర్, గుడాల హరిబాబు, ముత్యాల శ్రీ వాత్సవ ప్రదీప్, మారంపూడి ఉదయ్ , బందెల భాస్కరరావు , పలువురు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంట ఈ- కెవైసి నూరుశాతం పూర్తి చేయాలి

మొదటిపేజి తరువాయి

కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభంకానున్న దృష్ట్యా ఈ క్రాప్ బుకింగ్ పనులను నూరు శాతం పూర్తిచేయాలని చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.సాగుసమయంలో ఎరువులు, సబ్సిడీపై విత్తనాలు పొందాలన్నా, రైతులుధాన్యం అమ్మే సమయంలోనూ, తుఫాను,వరదలు వంటిప్రకృతివైపరీత్యాల సమయంలో రైతులు భీమా, పరిహారం పొందాలంటే ఈ–పంట,ఈ–కెవైసి,ఈ క్రాపింగ్ నమోదై ఉండాలన్నారు. కావున గ్రామ స్థాయిలోని వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు ఈ–పంట, ఈ–కెవైసిలపై అవగాహన కలిగించి నూరు శాతం ఈ–పంట,ఈ–కెవైసి ఈ క్రాపింగ్ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు పడుతున్న దృష్ట్యా టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతీ రైతు సేవా కేంద్రాలలో రైతులకు వినియోగార్థం టార్పాలిన్లు అందుబా టులో ఉంచడం జరిగిందని, రైతులు వాటిని వినియోగించుకోవాల న్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, వ్యవసాయ శాఖ ఏడి అనిలా కుమారి, మండల వ్యవసాయాధికారి షేక్ ఇమామ్ కాసిం, మండల డిప్యూటీ తహసీల్దార్ కె. రామారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోక్సో, ర్యాగింగ్ పై అవగాహన సదస్సు





**– బ్యాంకు ఖాతాలో డబ్బులు మాయం చేసే ముఠాలు పట్ల జాగ్రత్తగా ఉండాలి**

**కైకలూరు,మేజర్ న్యూస్ :** కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, ఎస్ఐ శ్రీనివాస్ వారి సిబ్బందితో కలిసి ఓరియంటల్ హై స్కూల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీకె.ప్రతాప్శివ కిషోర్,డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ ఆదేశాలపై కైకలూరు లోని ఓరియంటల్ హై స్కూల్లో విద్యార్థినీ,విద్యార్థులకు సైబర్ నేరాలు, పోక్సో, ర్యాగింగ్ , మైనర్ డ్రైవింగ్ వంటి అంశాలపై సమగ్ర అవగాహన సదస్సు నిర్వహించారు. టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాల సాధన కొరకుచదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించా లని, మీరు 20 సంవత్సరాలు పాటు తల వంచి శ్రద్ధగా చదువుకుంటే, మిగిలిన 80 సంవత్సరాలు పాటు సుఖంగా, గౌరవంగా జీవించగలుగుతారని,విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎదురవుతున్న ముఖ్యమైన సైబర్ నేరాల గురించి ఇన్స్పెక్టర్ వివరించారు. ఆన్ లైన్లో వచ్చే ఉద్యోగ ప్రకటనలకు మోసపోకుండా, నిరుద్యోగులు సంస్థల వెబ్ సైట్ చిరునామా తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలి.ఆన్ లైన్లో డిస్కౌంట్ ధరలకు వస్తువులు వస్తున్నాయని ఆశపడి డబ్బు చెల్లించి మోసపోవద్దని,వస్తువుల నాణ్యతను చూసి దుకాణాల్లో కొనుగోలు చేయడం మంచిదని పేర్కొన్నారు.విద్యార్థులు కోపంతో ఇతరుల ఫోన్ నెంబర్ లను కాల్ గర్ల్స్ వెబ్ సైట్లలో పెడుతున్న కేసులు కూడా ఉన్నాయనిఇలాంటి చర్యల వలన యువతులు,యువకులు కూడా బాధితులు అవుతున్నారని, అపరిచితులకు నెంబర్లు ఇచ్చే విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.హైస్కూల్ కాలేజీల్లో ర్యాగింగ్కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, దీని వలన మీ బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను కోల్పోతారని విద్యార్థుల కు అవగాహన కల్పించారు.

# బీసీలను ఆదుకోవాలి

**: మంత్రి సవితకు వినతి పత్రం అందజేసిన మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్**



**విజయవాడ, నరసాపురం, మేజర్ న్యూస్ :** గొల్లపూడి బీసీ వెల్ఫేర్ భవనంలో రాష్ట్ర బి.సి మంత్రిఎస్ సవితతో పాటు సత్య నారాయణ, జనరల్ మేనేజర్ బీమ్ శంకర్ ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ సమావేశం జరిగింది. బుధవారం జరిగినఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం పాలనలో బీసీలను ఆదుకునే విధంగా ఆదరణ 3.పథకం పెట్టి చేతివృత్తి దారులను ఆదుకోవడానికి కార్పొరేషన్ చైర్మన్ ల ద్వారా వివరాలు సేకరించి చేతివృత్త దారులకుఏ విధమైనపనిముట్లు అవసరం పడతాయి అనే విషయంపై చర్చించి చైర్మన్ల సూచనలు తీసుకున్నారు. 17 మంది బీసీ కార్పొరేషన్ పాల్గొన్న ఈ సమావేశంలో రాష్ట్ర మత్స్యకారఅభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు మాట్లాడుతూ మత్స్యకారులకు అవుట్ బోర్డ్స్ ఇంజన్లు, ఫైబర్ బోర్డ్స్, ఆక్సిజన్ ట్యాంకర్లు, వలలు, కార్పెంటర్స్, చెక్కుడు సియన్సి చెక్కుడు మిషన్లు వెల్డింగ్ మిషన్ లు పెయింటర్ స్ప్రే మిషన్లో. తదితర పనిముట్లు కావాలని ఆయన వివరించారు.తాను వివిధ జిల్లాలలో పర్యటించిమత్స్యకారుల అవసరాలను తెలుసుకున్నాన ని ఈ సమావేశంలో వివరించారు. మత్స్యకారులతో పాటు కులవృత్తులు చేసుకునే బీసీలకు అవసరమైన కనుముట్ల అందజేయాలని కోరారు. సానుకూలంగా స్పందిస్తూ మంత్రిమీ సూచనల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఆలోచన చేసి బీసీలందరినీ ఆదుకునే విధంగా చూస్తామని తెలిపారు.

## నారాయణ హై స్కూల్లో లెడ్ కాన్ఫరెన్స్



**నరసాపురం,మేజర్ న్యూస్:** పట్టణంలోని నారాయణ హై స్కూల్లో ప్రైమరీ సెక్షన్ ఒకటి రెండు తర గతుల విద్యార్థులకు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ చెన్న లక్ష్మి ఈ ప్రోగ్రాం విశిష్టత గురించి మాట్లాడుతూ మొదటి సెమిస్టర్ సిలబస్ పూర్తి చేసిపిల్లలు ఎంత మేరకు నేర్చుకున్నారో ఆటలు,చదువులు మొదలగు వాటిలో ఏ మేరకు రాణించారు అన్న విషయాన్ని నేరుగా తల్లిదండ్రులు అడిగి తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రీజినల్ ఇన్చార్జ్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూలెడ్ ప్రోగ్రాం గురించి ముఖ్యమైన విషయాలను తల్లిదండ్రులకు వివరించారు.

కోఆర్డినేటర్ రుక్సానా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల అభ్యున్నతికి ఉపయోగపడతాయని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను నిశితంగా పరిశీలించి శుభాకాంక్షలు తెలుపుతూ ఇటువంటి కార్యక్రమాలు పిల్లల అభివృద్ధికి దోహదపడతాయన్నారు.

# మరోసారి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రంగ సురేష్



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం స్థానిక కోతి బొమ్మ రోడ్ లోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మంగళవారం రాత్రి జరిగింది. ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశంలో ఇదే కార్యవర్గాన్ని కొనసాగించాలంటూ తీసుకున్న నిర్ణయాన్ని సర్వసభ్య సమావేశానికి హాజరైన సభ్యులందరూ రెండు గంటలు చర్చించిన తర్వాత ఏకగ్రీవంగా తీర్మానించారు. గత రెండేళ్లుగా సభ్యులు సంక్షేమం, పలు సేవా కార్యక్రమాలతో, ప్రెస్ క్లబ్ ఫ్యామిలీ, పిల్లలు కోసం ఏటా నిర్వహిస్తున్న కార్తీక వన సమారాధన ఎన్నడూ లేని విధంగా రెండేళ్ల పాటూ నిర్వహించిన ఈ కార్యవర్గం మరోసారి కార్తీక వన సమారాధన కొనసాగిస్తే సభ్యులందరి కుటుంబాలకు ఆమోదయోగ్యంగా ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈనెల 23వ తేదీన కార్తీక వన సమారాధన నిర్వహించాలని పలు చర్చల అనంతరం నిర్ధారణకు వచ్చినట్లుగా కార్యవర్గం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి శీలి రాజు,ఆర్గనైజింగ్ కార్యదర్శి సరికొండ రవికుమార్ రాజు,ప్రెస్ క్లబ్ సభ్యులు ఖాదర్ ఖాన్,బూర్గుల భాను శ్రీనివాస్,సుందరనీడి లక్ష్మయ్య,ఊసా దుర్గారావు,దేవ శివ ప్రసాద్, పాలడుగు సతీష్, ఆకుల రాం ప్రసాద్,తోట ధరణి, పెనుగొండ శ్రీనివాస్, వీర్రాజు,భాను ప్రకాష్,కొత్తపల్లి గోపీచంద్,గంటా శ్రీనివాస్, కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, వెంకటరత్నం, కళింగ లక్ష్మణరావు, అడపా సూర్యప్రకాష్, పసుపులేటి రాము, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందని నూతన ఉపాధ్యాయులకు శిక్షణ



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** ఇంతకుముందు శిక్షణ పొందని మెగా డీఎస్సీ 2025 నూతన ఉపాధ్యాయులకు రాష్ట్ర ఉపాధ్యాయు శిక్షణా పరిశోధన మండలి ఏపీ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం ఈ నెల 12వ తేదీ వరకు మండల పరిధి తోటపల్లి గ్రామ శివారు హిల్,ప్యారడైజ్ పాఠశాలలో శిక్షణ కార్యక్రమం జరుగుతాయని రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధనా మండలి ప్రొఫెసర్ డా" శ్రీమన్నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో శిక్షణ పొందని ఉపాధ్యాయులు దాదాపు 94 మంది ఉండగా, 12 మంది ఉపాధ్యాయులు మాత్రమే హాజరయ్యారని తెలిపారు. ఈ ఎనిమిది రోజుల రెసిడెన్షియల్ ఇండక్షన్ శిక్షణా కార్యక్రమం నూతన ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగపడుతుందని సమగ్ర శిక్ష ఏలూరు ఏఎంఓ రెడ్డి రామారావు అన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ ప్రొఫెసర్ సోషల్ సైన్స్ డిపార్ట్మెంట్ డా'బివి రామకృష్ణ, ఎస్సీఈఆర్టీ సైకాలజిస్ట్ రంగయ్య రూపావత్, కోర్స్ కోఆర్డినేటర్లు ఎంఈఓ 2 కొవ్వలి ఆనంద్ కుమార్, బి వి ఎస్ సుబ్బారావు, స్టేట్ రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

## 8 నుండి సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు



**పాలకొల్లు,మేజర్న్యూస్:** ఈనెల 8 నుంచి 14 వరకు ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్న మెంట్ నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు చెప్పారు. కాస్మో స్పోర్ట్స్ కాంప్లెక్స్లో బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ టోర్నమెంట్కు జాతీయ స్థాయి మంచి ర్యాంకులు ఉన్న క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు. సింగిల్స్, డబ్బుల్స్ లో 45,55,65,70,75 విభాగాల్లో పోటీ ఉంటుందని చెప్పారు. 10 న ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొంటారని చెప్పారు.14 న బహుమతి ప్రదానోత్సవంలో మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజుపాల్గొంటారని చెప్పారు. ఇంకా మీడియాతో సంస్థ ఆర్గనైజేషన్ కార్యదర్శి జివిస్వీఆర్ఎస్ఎన్ రాజు, రుద్రరాజు సత్యనారాయణ రాజు, కోశాధికారి రుద్రరాజు రమేష్ రాజు,కె గణపతి రాజు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి జాగృతి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తాడేపల్లిగూడెం వాసవి జాగృతి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం అత్యంత వైభోగమేతంగా స్థానిక సత్యవతి నగర్ లోని గుణం వేణుగోపాల్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్యన్. నాగసూరి మురళి మోహన్ రావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ చీమకుర్తి కృష్ణ కిషోర్,వి002జే జిల్లా గవర్నర్ శ్రీకాకుళపు ఖాళీ కృష్ణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోర్లేపర రాము,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళీమోహన్ రావులు విచ్చేశారు. వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తాడేపల్లిగూడెం అధ్యక్షులుగా మండ పవన్,కార్యదర్శిగా మద్దుల కృష్ణ మోహన్, కోశాధికారిగా మండ జ్ఞానేష్ ప్రమాణస్వీకారం చేశారు.వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తాడేపల్లిగూడెం ప్రథమ సేవకుడు మండ పవన్ మాట్లాడుతూ వాసవి జాగృతి క్లబ్ తరపున తాడేపల్లిగూడెం లో అవసర మైన ప్రతి వ్యక్తికి కులం మతం వర్గం అతీతంగా అవసరంలో ఉన్న ప్రతి వ్యక్తికి సహాయ సహకారాలతో తోడ్పడుగా ఉంటామని హామీ ఇచ్చారు.

# మంచి చేసే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**– 75 మందికి సిఎం సహాయనిధి రూ.35.01 లక్షలు చెక్కులు**
**– అందజేసిన మంత్రి కొలుసు పార్థసారథి**



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం నియోజక వర్గంలో 75 మంది నిరుపేద కుటుంబాలకు రూ 35.01 లక్షలు రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసి, యోగక్షేమాలను,ఆరోగ్యపరిస్థిని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖమంత్రి కొలుసు పార్థసారథి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం దిశగాకూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, అటువంటి మంచి ప్రభుత్వాన్ని అన్ని వర్గాలు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. 16 నెలలు కాలంలో నూజివీడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటివరకు 995 మందికి రూ.7.14 కోట్లు రూపాయలు అందజేశామని అన్నారు. ఇంకనూ 554 మంది దరఖాస్తులు మంజూరు కొరకు పంపియున్నామని,అవికూడా వెరిఫైచేయించిత్వరలో లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థపాలనకు పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్యానికి అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి నిదర్శనమన్నారు. జరిగిన మేలును పదిమందికి చెప్పాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు మానవత్వంతో పేదవర్గాలకు వైద్య ఖర్చులు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయనిధిని పునరుద్ధరించారన్నారు.గత పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధులను సైతం పక్కదోవ పట్టించి పేదలకు వైద్యాన్ని పూర్తిగా దూరం చేశారన్నారు. గ్రామస్థాయి నుంచి నా వరకు కూటమి నాయకులంతా సేవా దృక్పథంతో పనిచేస్తున్నారని అన్నారు. ఒకే రోజు 75 మందికి రూ 35.01 లక్షలు రూపాయలు వైద్యసాయం అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్,మామంత్రి కొలుసు పార్థసారథిజీవితాంతం రుణపడిఉంటామని ఆనందాన్ని వెల్లిబుచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధశాఖలఅధికారులు, సచివాలయ, వివిధ శాఖలఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, లబ్ధిదారులువారికుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# స్నాచింగ్ ,మోటార్ సైకిల్‌ల దొంగతనం చోరీ కేసులలో అరెస్టు





**ఏలూరుమేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిశోర్ ఆదేశాలపై, డిఎస్పీ. డి. శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో నిడమర్రు సి.ఐ.ఎన్. రజని కుమార్ ఆధ్వర్యంలో చేబ్రోలు ఎస్ఐ ఎం.సూర్య భగవాన్, నిడమర్రు ఎస్ఐ ఎస్. ఎన్.వి.వి.రమేష్,గణపవరం ఎస్ఐ ఎ. మణి కుమార్, భీమడోలు ఎస్‌కె.మదీనా భాష సిబ్బంది కలిసి నేర నియంత్రణలో భాగంగా చేబ్రోలు, నిడమర్రు, గణపవరం, భీమడోలు, తణుకు టౌన్, తణుకు రూరల్ పోలీసు స్టేషన్‌ల పరిధిలలో బంగారు నగలు,మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడిన క్రింద పేర్కొన్న ఐదుగురు వ్యక్తులను బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకు ఉంగుటూరు మండలం, నారాయణపురం గ్రామ శివారులో ముదుకొండు వంతెన,పత్తేపురం వైపు వద్ద అరెస్టు చేశారు. ఈ వివరాలను బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పి ప్రతాప్ శివ కిషోర్,డిఎస్పి శ్రావణ్ కుమార్ వివరించారు. నిందితుల వద్ద నుండి 4 మోటార్ సైకిళ్ళు ,వాటి విలువ 3లక్షల70వేలు, బంగారు వస్తువులు నానుతాడు, నల్లపూసల తాడు,సూత్రం,ఒక గొట్టం తో కూడిన బంగారపు తాడు (65 గ్రాముల బంగారం వస్తువులు విలువ 6లక్షల 50వేలు వాటిని స్వాధినపర్చుకన్నారు. ఎస్‌బిఐ ఆకీవీడు బ్యాంకు నుండి 38.8 గ్రాముల బంగారం విలువ 3లక్షల80వేలు రికవర్ కావాల్సి ఉంది.

**– ముద్దాయిల వివరములు –**తాటిపర్తి రాముడు కోళ్ళపర్రు గ్రామం,ఆకివీడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా,నక్క వెంకటేష్ కోళ్ళపర్రు గ్రామం,ఆకివీడు మండలం,పశ్చిమ గోదావరి జిల్లా,తాటిపర్తి దుర్గారావు,కోళ్ళపర్రు గ్రామం, ఆకివీడు మండలం,పశ్చిమ గోదావరి జిల్లా,గండికోట నాగరాజు,అత్తమూరు గ్రామం, ఉండి మండలం,పశ్చిమ గోదావరి జిల్లా,ఆసెట్టి నాగేష్ ఎర్రనేలగుంట గ్రామం, అత్తిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా అని ఎస్‌పి వెల్లడించారు.

**– ప్రతిభ చూపిన పోలీసులకు ఎస్‌పి అభినందనలు –** స్నాచింగ్ కేసులలో చోరీ కాబడిన బంగారు వస్తువులను ,మోటార్ సైకిళ్ళను రికవరీ చేయడంలో ప్రతిభ చూపిన, నిడమర్రు సి.ఐ. రజని కుమార్‌ని, చేబ్రోలు ఎస్ఐ ఎం.సూర్య భగవాన్,నిడమర్రు ఎస్ఐ ఎస్.ఎన్.వి.వి. రమేష్,గణపవరం ఎస్ఐ మణి కుమార్, భీమడోలు మదీనా భాష ,చేబ్రోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది సతీష్, ప్రదీప్ కుమార్,సతీష్ (డ్రైవర్) నిడమర్రు పోలీస్ స్టేషన్ సిబ్బంది శ్రీను, ప్రైవేట్ డ్రైవర్ ఎన్.పెద్ది రాజు,గణపవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది శివాజీ,జగపతి బాబు లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# తాడేపల్లిగూడెం రూపురేఖలు మారుస్తాం : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెంను అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలుపుతామని ప్రభుత్వవిప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం దాతల సహకారంతో తయారవుతున్న స్విమ్మింగ్ పూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్,గణేష్ నగర్‌లో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియంలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. స్కూలు పరిస్థితి ఇంతకు ముందు ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉంది పరిశీలించాలని అన్నారు. ఏ ప్రైవేట్ స్కూల్లో లేని సౌకర్యాలు ఏపీలో తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్తుకు ఉండేలా చేస్తున్నామన్నారు.

ఫిజికల్ ఫిట్నెస్ కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామన్నారు. కబాడీ,కోకో, వాలీబాల్, లాంగ్ జంప్, బాక్స్ క్రికెట్, వాకింగ్ ట్రాక్ ,షటిల్ కోర్ట్, మొదలగు ఆటల క్రీడా మైదానాలు ఈ గ్రౌండ్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు అదేవిధంగా కళాకారులకు పుట్టినిల్లు అయిన తాడేపల్లిగూడెంలో కళాకారులకు సంబంధించి కరాకేంద్రం నిర్మిస్తున్నామని తెలిపారు. రాబోయే సంక్రాంతి కల్లా ఈ గ్రౌండ్ ప్రారంభోత్సవం చేస్తామన్నారు. ఆయన వెంట పాలూరి వెంకటేశ్వరరావు,వర్తనపల్లి కాశి,ఎన్ విసత్యనారాయణ, కూచిపూడి అనిల్ కుమార్,దువ్వ శ్రీను, చాపల రమేష్,పైపోయిన చిన్న వెంకటరామయ్య, కాంట్రాక్టర్ శివ తదితరులు ఉన్నారు.

## గురు ప్రసాద్‌కు 'మండలి' చైర్మన్ మోషేన్ రాజు అభినందనలు



**భీమవరం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన చింతపల్లి గురు ప్రసాద్‌ను శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అభినందించారు. దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు,సంచార జాతుల రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు చింతపల్లి గురు ప్రసాద్ ఇటీవల వైస్సార్సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా బుధవారం సాయంత్రం శాసన మండలి చైర్మన్ బుధవారం కొయ్యే మోషేను రాజుని భీమవరం క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మోషేను రాజు మాట్లాడుతూ గురు ప్రసాద్ గత40 సంవత్సరాల నుండి బీసీలు, దళితులు, పేద ప్రజల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేసిన వ్యక్తి అని, ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో, ఎక్కడైతే హక్కులకు విఘాతం కలుగుతుందో, పేద ప్రజల పక్షాన ఉండి వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేసే వ్యక్తి అని అన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అనేక అక్రమ కేసులు బనాయించి, అనేకసార్లు జైలుకు పంపిందని, నిజాయితీ నైతి విలువలతో కూడిన పోరాటం చేయడంలో ఆంధ్ర రాష్ట్రంలోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్న నాయకుడు గురు ప్రసాద్ అని,పూలే అంబేద్కర్ భావజాలంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తున్న వ్యక్తి గురుప్రసాద్ అన్నారు.


## నార్వే పార్లమెంట్ సందర్శన మంచి అనుభవం

**– ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



**ఏలూరు/ఓస్లో – నార్వే,మేజర్ న్యూస్ :** నార్వే పర్యటనలో ఉన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా భారత ఎంపీల బృందం మంగళవారం నార్వే పార్లమెంట్ ను సందర్శించారు. దేశ పార్లమెంట్‌లో వివిధ సభా సంఘాలతో సమావేశమయ్యారు. విదేశీ వ్యవహారాలు, సాంస్కృతిక, రక్షణ, పరిశ్రమలకు చెందిన స్టాండింగ్ కమిటీ సభ్యులతో జరిగిన సమావేశాల్లో పాల్గొన్న పుట్టా మహేష్ కుమార్ బృందం, పార్లమెంట్ సమావేశాలు జరిగే తీరును సభా గ్యాలరీల నుండి వీక్షించారు. నార్వే పార్లమెంట్ సందర్శన మంచి అనుభవంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. నార్వేయన్ ఏజెన్సీ ఫర్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో డిజిటల్ పబ్లిక్ గూడ్స్ అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో భారత ఎంపీల బృందం పాల్గొంది. ఈ సమావేశంలో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ డిజిటలైజేషన్ ద్వారా భారతదేశంలో అమలు చేస్తున్న సేవలను వివరించారు.భారత ఎంపీల బృందం ఓస్లో లోని "నో ఐసోలేషన్" సంస్థను సందర్శించారు. ఇక్కడ వివిధ సమస్యలతో పాఠశాలకు రాలేని, గైర్హాజరైన విద్యార్థులను టెలిప్రెసెన్స్ రోబోట్ ద్వారా తరగతి గదితో అనుసంధానం చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఆ సందర్భంగా అక్కడి ఏ 1 రోబోట్ ను ఆసక్తిగా తిలకించిన ఏలూరు ఎంపీ అది పనిచేస్తున్న తీరును సంస్థ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు.

## బెనర్జీపేట పంట కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక వన్ టౌన్ పరిధిలో పాండురంగ థియేటర్ వద్ద బెనర్జీ పేట పంట కాలువలో సుమారు 50 నుంచి 60 సంవత్సరాల మధ్య గల ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం బ్లూ గడి కలిగిన లుంగీ,కట్ బనీయన్‌తో తేలియాడుతుంది. కుడి చేతికి కాషాయం రంగు కాశీ తాడు కలదు,నడుముకు ఎరుపు రంగు మొలతాడు కలదు.సదరు వ్యక్తిని ఎవరైనా గుర్తు పట్టిన యెడల ఏలూరు వన్ టౌన్ పోలీస్ వారికి తెలియ పరచగలరు. ఫోన్ నెంబర్ 9440 79604 ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏలూరు వన్ టౌన్ పిఎస్ ,9440 796 605 ఎస్ఐ పోలీస్ ఏలూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తెలపాలని కోరారు.

# ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలి : ఎమ్మెల్యే ,మేయర్





**– జాబ్ మేళాలో 232 మంది యువత వివిధ కొలువులకు ఎంపిక**

**ఏలూరు,మేజర్ న్యూస్** : అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవడం ద్వారా యువత తమ భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని ఎమ్మెల్యే బడేటి చంటి హితవు పలికారు. అశోక్ నగర్ లోని కే.పి.డి.టి హైస్కూల్ ఆడిటోరియంలో ఎమ్మెల్యే బడేటి చంటి సహకారంతో నియోజకవర్గం యువతీ యువకులకు బుధవారం భారీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్యాధికారి జితేందర్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు దిశా నిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. దీనిలో భాగంగా ప్రైవేట్ కంపెనీలను కూడా భాగస్వామ్యం చేస్తూ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందన్న ఉద్దేశంతో యువత ఉన్నత విద్య అభ్యసించేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ దాదాపు 19 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ముందుకురావడం అభినందనీయమన్నారు. దాదాపు నియోజకవర్గ పరిధిలోని 232 మంది యువత వివిధ కొలువులకు ఎంపిక అవ్వడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాకు వచ్చిన అభ్యర్థులకు ఎమ్మెల్యే బడేటి చంటి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లేస్మెంట్ అధికారి కే. ప్రవీణ్, ఈడ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, మాజీ చైర్మన్ పూజారి నిరంజన్, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డినాగరాజు,నాయకులు నెర్సు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన టిడిపి నేత మట్టా నాగరాజు కుటుంబానికి రూ.5లక్షలు బీమా చెక్కు



**పెదవేగి,మేజంన్యూస్** : తమ కార్యకర్తలకు,వారి కుటుంబానికి అన్ని విధాల తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని మరోసారి పార్టీ నిరూపించింది. ఆనాడు కార్యకర్త పాడే మోయటమే కాకుండా,నేడు ఆ కుటుంబానికి పార్టీ నుంచి ఆర్థిక భరోసా అందించి మరింత అండగా నిలిచిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఇటీవల మే 13వ తేదీ తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో పెదవేగి మండలానికి చెందిన భోగాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మట్టా నాగరాజు మృతి చెందారు. అయితే వారి మరణ వార్త తెలిసిన వెంటనే ఎమ్మెల్యే,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సైతం హుటాహుటిన గ్రామానికి చేరుకొని మట్టా నాగరాజు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,అంత్యక్రియలను దగ్గరుండి నిర్వహించారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ తమ క్రియాశీల సభ్యులకు ఆపత్కాలంలో అండగా నిలవాలని ఉద్దేశంతో అమలు చేస్తున్న భీమా పథకం ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల చెక్కును,పార్టీ నుంచి వచ్చిన భరోసా లేఖను చింతమనేని ప్రభాకర్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, భోగాపురంలోని నాగరాజు ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భవిష్యత్తులో సైతం తామంతా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# దివ్యాంగుల సంక్షేమం - అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి





**– 24 మందికి బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ చేసిన మంత్రి పార్థసారథి**

**నూజివీడు,మేజర్ న్యూస్** : నూజివీడు మండలం నూజివీడు మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం 24 మందికి దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ ను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ దివ్యాంగులు సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు.

వారిని సమాజంలో అందరితో గౌరవంగా జీవించేలా రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని పథకాలు అందించి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అర్హులు అయిన దివ్యాంగులు అందరికీ ఉపకరణాలు, పింఛన్లు అందిస్తున్నామని, ఇంకా అర్హులు ఉన్నచో సమీప యంపిడివో కార్యాలయంలో గాని సచివాలయంలో గాని ధరఖాస్తులు ఇవ్వాలని అన్నారు. దివ్యాంగులకు ప్రేమా ఆప్యాయతలు పంచి మనతో పాటు సమానంగా సమాజంలో అన్ని రంగాల్లో ముందుకు సాగేలా మనమంతా సమష్టిగా కృషి చేద్దామన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, సచివాలయ, వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్పీగా ఆర్.సుస్మిత బాధ్యతలు స్వీకారం





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : జంగారెడ్డిగూడెం డిఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏఎస్పీగా సుస్మిత రామనాథన్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు డీఎస్పీగా పదవీ బాధ్యతలు నిర్వహించిన డి.ఎస్.పి యు.రవిచంద్ర మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ లోని చింతలపూడి,జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్లు,ఎస్సైలు ఘన స్వాగతం పలికి నూతన ఎస్పీ సుస్మితకు శుభాకాంక్షలు తెలిపారు. జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్ 1993 మార్చి 4వ తేదీన ఏర్పడింది. ఆనాటి నుండి ఇప్పటివరకు 24 మంది డిఎస్పీలు పనిచేశారు. ఈ పోస్టులో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏఎస్పీ పోస్టుకు మంజూరు చేస్తూ ఏఎస్పీగా సుస్మితను నియమించారు. అనంతరం ఏఎస్పీ సుస్మిత సబ్ డివిజన్ లోని పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి,పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## ప్రమాదానికి గురైన వ్యక్తికి ఎమ్మెల్యే బొలిశెట్టి ఆర్థిక సహాయం



**తాడేపల్లిగూడెం ,మేజర్ న్యూస్** : తాడేపల్లి గూడెం రూరల్ మండలం అమృతపురం గ్రామానికి చెందిన రుద్రయేసు తాడేపల్లి గూడెం నిట్ కాలేజ్ బైపాస్ రోడ్ వద్ద ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వెనువెంటనే తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్తో మాట్లాడి సకాలంలో వైద్య సాయం చేశారు. బొలిశెట్టి శ్రీనివాస్ తన సొంత డబ్బులు నుండి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

## జిల్లాలో మత్స్యకారులందరినీ ఆదుకోవాలి

**– ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు,మత్స్య కార్మిక సంఘం**



**నర్సాపురం,మేజర్న్యూస్** : మంథా తుపాను వల్ల నష్ట పోయిన మత్స్యకారులను ఆధుకోవాలని తుపానుకు ముందు తరువాత వారం రోజు లు చేపల వేట లేకుండా ఇబ్బందులు పడ్డ నర్సాపురం, మొగల్తూరు, మండలాల లోని చేపల వేటకు వెళ్లే వృత్తిదారులుకు యాభై కేజీల బియ్య నిత్యావసర సరుకులు అందించారు. అదే వీదంగా జిల్లా లోని అన్ని మండలాలలోని మత్స్యకారులు వారం రోజులు వేట లేకుండా ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే సహాయం వారికి కూడా అంద చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం ఆర్డిఓ దాసిరాజుకు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మాజీ ఎమ్మెల్యే దిగిపాటి రాజగోపాల్, సిఐటియు నాయకులు జవ్వాది శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జల్లి రామ్మోహన్ రావు, మత్స్యకార్మికసంఘం నాయకులు తిరుమల శ్రీనివాస్, మత్స్య కార్మికసంఘం నాయకులు చింత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో కొయ్యలగూడెం - రూ.6 లక్షలతో సిసి రోడ్డు



**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ఎంపీపీ గంజి మాల రామారావు ముందడుగు వేస్తున్నారు. మండల పరిషత్తు నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం వైఎస్ సిపి శ్రేణులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మంతెన సోమరాజు. ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ అంకాల గూడెం ఎస్సీ పేటలో లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు అకాలవర్షాలు చూస్తుండడంతో రోడ్లుజలమై నడిచి వెళ్ళుటకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తెలపడంతో మండల పరిషత్ నిధుల నుంచి 6 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టామన్నారు.
మండల పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ, కలవర్టు నిర్మాణాలు,వంటి అభివృద్ధి పనులను చేపట్టే మండల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. బోడిగూడెం సర్పంచ్ కడకట్ల గడ్డియ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధికి పనులకు కృషి చేసి తోడ్పడుతున్నటువంటి నాయకులకు గ్రామ ప్రజలు తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాన్ డేవిడ్ కింగ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏలేటి చంద్రం, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ తాడిగడప రామకృష్ణ,ఎంపీటీసీ షేక్ బాజీ, మండల యూత్ ఉపాధ్యక్షుడు బోడ రాజశేఖర్, రాంబాబు,బాబురావు దొరబాబు పలు వురు పాల్గొన్నారు.

## లో ఓల్టేజ్ సమస్యకు ఎమ్మెల్యే చొరవతో పరిష్కారం



**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్ :** పరింపుడి గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించడం కోసం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదేశాల మేరకు, 18 లక్షల రూపాయల విలువగల నూతన ట్రాన్స్ఫార్మర్లను గ్రామపంచాయతీ పరిధి తారక రామానగర్, సురక్ష ఆసుపత్రి ఏరియాలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ ముప్పిడి విజయకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్‌లో వోల్టేజ్ సమస్య ఎక్కువగా ఉన్నదని శాసనసభ్యులకు తెలియజేయగా ఆయన వెంటనే సంబంధిత ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ డిఈకి నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. ఇందుకు సహకరించిన విద్యుత్ శాఖ డిఈ,ఏఈ,లైన్మెన్,సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం జనసేన పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి చిన్నబాబు, ఊసల రాజేష్, పూలపల్లి చిన్న రాజా, ఊసల సుభాష్ చంద్రబోస్, రాజు, వార్డ్ మెంబర్ ఏలేటి భాస్కర్ పాల్గొన్నారు.

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా వేకువ జాము నుండి భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు, శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు బుధవారం చండీ హెూమం 41 టిక్కెట్ గాను 41 జంటలు భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుకున్నారు అభిషేక్ పండితులు బమ్మిడిపాటి వెంకన్న భక్తులచే పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు ,ఆలయ చైర్మన్ మీశాల రామ చంద్రరావు, ధర్మకర్తలు ,సూపరింటెండెంట్ వాసు ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు




**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ కార్యాలయంలో బుధవారం ఐసిడిఎస్ సీడీపీవో ఆధ్వర్యంలో ఎంపీడీవో అధ్యక్షతన మండల స్థాయి ముఖ్య అధికారులందరితో బాల్య వివాహాల నిలుపుదల,అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ బాల్యవివాహాల నిలుపుదలలో గ్రామ పంచాయతీ స్థాయి అన్ని డిపార్ట్మెంట్ కోడినేషన్స్‌తో కమిటీ తయారు చేసుకుని బాల్యవివాహాల పట్ల అవగాహన పెంచటం,టీనేజ్ ప్రెగ్నెన్సీ పెరగకుండా తగుచర్య తీసుకోవటంలో ముందిండాలని ,గ్రామ స్థాయిలో తీసుకోవాలి కిషోరి వికాసం, ప్లాట్ ఫారం ను కట్టుదిట్టం చేసికిషోరి బాలికలకు,బాలురకు,తల్లితండ్రులకు అవగాహన పెంచటం చట్టం ప్రాముఖ్య తెలియచేసేలా,ప్రతి మొదటి శుక్రవారం గ్రామ స్థాయిలో బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమము,ప్రతి రెండవ శుక్రవారం సచివాలయం స్థాయి లో, ప్రతి మూడవ శుక్రవారం మండల స్థాయిలో సమావేశాలు పెట్టుకుని సమస్యలు పరిష్కరించుకునే నియమాలు పెట్టుకోవటం జరుగుతుంద ని సిడిపివో తెలిపారు. ఈసమావేశంలో మండల తహసిల్దార్ , ఎంపీడీఓ ,ఎంఈవో,మెడికల్ ఆఫీసర్స్, పంచాయతీ సెక్రెటరీస్, మహిళా పోలీస్,ఐసిడిసిఎస్ సూపర్వైజర్ పాల్గొన్నారు.

# శ్రీ నూకాలమ్మకు పావుకేజీ వెండి సమర్పించిన 'దారా' కుటుంబ సభ్యులు



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** జంగారెడ్డిగూడెం పట్టణంలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో విశేషాలంకరణలో బుధవారం అమ్మవారు దర్శనమిచ్చారు. నిత్య పూజ కైంకర్యాలు ప్రధాన అర్చకులు కాళ్ళకూరి శంకర మహేష్ శర్మ నిర్వహించారు. ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు),ఆలయ కమిటీ చైర్మన్ రొంగల నాగేశ్వరరావు తో కూడిన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు శర వేగంగా జరుగుతున్నాయి. డాక్టర్‌రాజాన మాట్లాడుతూ అమ్మవారి వెండిచీర తయారీకి స్వర్గీయ దారా రామారావు,గంగరాజు దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు సత్యనారాయణమూర్తి శారద కుటుంబ సభ్యులు పావు కేజీ వెండిని సమర్పించారని తెలిపారు.

వారికి అమ్మవారి శేష వస్త్రాలు చిత్రపటాలను ఇచ్చి వేద ఆశీర్వాదాలతో ఘనంగా సత్కరించారు. కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా ఈనెల 6వ తేదీ గురువారం ఉదయం 9గంటల నుండి లక్ష బిల్వార్చన,7వ తేదీ శుక్రవారం సాయంత్రం 6గంటల నుండి లక్ష దీపోత్సవం కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిటికెల రాంబాబు, పోలుపర్తి రాము,గాలి నూకరాజు, చిట్లూరి సుబ్బారావు,చొప్పెర్ల లక్ష్మీ నారాయణ,తదితర పట్టణ ప్రముఖులు,మహిళా కమిటీ సభ్యులు, సేవ బృందం సభ్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఏఎస్‌పి సుస్మిత కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్ కు ఏఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన ఆర్.సుస్మిత రామనాథన్‌కు బుధవారం పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో నాయకులు స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండ్రెడ్డి కిషోర్,సీనియర్ నాయకులు పరిమి సత్తిపండు మాట్లాడుతూ పట్టణ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని, సంఘ విద్రోహ శక్తులను అరికట్టే క్రమంలో ప్రభుత్వం తరపున,పార్టీ తరపున అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్ర రాజు,రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వర రావు, సొసైటీ డైరెక్టర్ పాతూరి అంబేద్కర్, చెరుకూరి శ్రీధర్,గెడా సుబ్రహ్మణ్యం ఎన్ని రాంబాబు,శివశంకర్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాడపల్లి రమేష్ ,భావన విజయ దంపతుల ఔదార్యం

**– 10లో ప్రథమ స్థానం సాధించిన 10 మందికి రూ.1లక్ష చెక్కు అందజేత**



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అవరోధించాలని విద్య తోనే పేదరికని నిర్మూలించగలమని మానవతావాది యువ నేత వాడపల్లి రమేష్,భావన విజయ దంపతులు 1లక్ష రూపాయల చెక్కును జిల్లా కాపు సంఘం మండల నాయకులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాల నందు 10వ తరగతిలో ప్రథమ స్థానంలో గుర్తింపు సాధించిన ఒక్కొక్క విద్యార్థికి 10వేల రూపాయల చొప్పున నగదును పదిమందికి విద్యార్థులకు బహుమతిగా అందజేస్తున్నామని అన్నారు. జంగారెడ్డిగూడెంలో 9వ తేదీన నిర్వహించే కాపు వన సమారాధన కార్యక్రమంలో ప్రముఖులు చే వ్యనున్నట్లు మండల కాపు సంఘం అధ్యక్షుడు మంచాల వెంకయ్య నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపు పొలిట్ బ్యూరో సభ్యుడు చోడిపిండి సుబ్రమణ్యం, మెట్ట ప్రాంత కాపు సంఘం నాయకులు మేకల అన్నవరం,బల్లె కేసు బాబు పలువురు పాల్గొన్నారు.

## మద్ది ఆంజనేయ స్వామి వారికి లక్ష గులాబీలతో లక్షార్చన



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మండలంలోని గుర్వాయి గూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో కార్తీక మాస మహోత్సవములు సందర్భంగా బుధవారం స్వామివారికి లక్ష గులాబీలతో లక్షార్చన ఆలయ అర్చకులు,వేద పండితులు,ఋత్విక్కులు చే అత్యంత వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటల వరకు దేవస్థానంకు వివిధ సేవల,విరాళాల రూపేణా రూ. 1,59,761లు సమకూరింది. అన్నదాన సత్రం నందు సుమారు 2014 భక్తులకు ఉచిత అన్న ప్రసాద వితరణ జరిగిందని ఆలయ సహాయ కమిషనర్,కార్య నిర్వాహణ అధికారిణి ఆర్.వి చందన తెలిపారు.

# మత్తు పదార్థాల వినియోగం, సోషల్ మీడియా దుర్వినియోగంపై అవగాహన



ఏలూరు,మేజర్‌న్యూస్: వైయస్సార్ నగర్ కాలనీలో డాన్ బోస్కో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో ఈగల్ డిపార్ట్మెంట్ (ఈగల్ డ్రగ్స్) ఆర్‌ఎస్ఐ బి.ఉదయ భాస్కర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలైన కొకైన్, బ్రౌన్ షుగర్, గంజాయి, నల్ల మందు, మద్యపానము,ధూమపానము, వంటి వాటికి అలవాటు పడటం వలన,ఆరోగ్యపరంగా అనేక ఇబ్బంది కలిగిన పరిస్థితులు, వస్తాయని తెలిపారు.

ఆర్థిక వరమైన ఇబ్బందులు, కుటుంబాలు సర్వనాశనం అయిపోతాయని, నేర ప్రవృత్తి బాగా పెరుగుతుందని, విచక్షణా జ్ఞానం కోల్పోయి నేరాలకు దొంగతనాలకు పాల్పడుతున్నారని, మహిళల మీద లైంగిక దాడులు, మానభంగాలు మర్డర్లు పెరిగిపోతున్నాయని, ఎన్ డి పి ఎస్ చట్టాలపై అవగాహన కల్పించారు.ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీఎస్‌టిఏ) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.జే.ఏ. స్టీవెన్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలను పట్టి పీడిస్తున్న ప్రధానమైన సమస్య డ్రగ్స్ సమస్యని విదేశాల నుండి మన దేశానికి కో కైన్, బ్రౌన్ షుగర్, వంటివి దిగుమతి చేసుకొని, కాలేజీ విద్యార్థులను టార్గెట్ చేసుకొని ఈ ముఠాలు పనిచేస్తున్నాయని, మొట్టమొదట చిన్న చిన్నగా థ్రిల్లింగ్ కోసం మొదలుపెట్టి, యువతవాటికి బానిస అయిపోతున్నారని అన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు,ఏలూరు స్మార్ట్ సిటీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు షేక్ ముస్తఫా అలీ మాట్లాడుతూ అధ్యక్షులు మాట్లాడుతూ అదేవిధంగా చదువుకునే పిల్లలు, యువత సెల్ ఫోన్ విపరీతంగా వాడటం వల్ల కంటికి సంబంధమైన వ్యాధులు రావటం కాకుండా, చెడు మార్గంలో పయనిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ జె. శ్రీకాంత్, హెచ్. జె.శ్రీనివాస్ ప్రభుత్వపాఠశాల ఉపాధ్యాయిని బి.కిరణ్ కుమారి పాల్గొనగా నవజీవన్ బాల భవన్ కోఆర్డినేటర్ ఆంజనేయులు అధ్యక్షత వహించి, అనుసంధాన కర్తగావ్యవహరించారు అనుసంధాన కర్తగా వ్యవహరిం చారు.బాల భవన్‌లో టీచర్స్‌గా పని చేసే పార్వతి, ధనలక్ష్మి, దయావతి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు



భీమడోలు,మేజర్ న్యూస్ : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు విషయమై రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలను చేపట్టినట్లు,సంయుక్త కలెక్టర్ డాక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ్ తెలిపారు.ఆయన భీమడోలు మండలంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కోసం అధికారులు చేసిన ఏర్పాటులను పరిశీలించారు. వ్యవసాయ శాఖపరంగా తీసుకున్న చర్యలను జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ భాష,భీమడోలు సహాయ సంచాలకులు రాజకుమారి, వ్యవసాయ అధికారి ఉషారాణి వారికి వివరించారు. పర్యటనలో భాగంగా సంయుక్త కలెక్టర్ గుండుగొలను గ్రామంలో వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. అక్కడ ఇ-పంట సూపర్ చెక్ రికార్డులను పరిశీలించారు.పూళ్ళ లోని రైస్ మిల్లులో ధాన్యం కొనుగోలుకు సిద్ధం చేసిన గోనె సంచుల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భీమడోలు తహసిల్దార్ బి. రమాదేవి మండలంలో ధాన్యం సేకరణకు అవసరమైన నాణ్యమైన గోనె సంచులను సిద్ధం చేయటం, తరలించే ఏర్పాట్లు గురించి వివరించారు. ఆపై కురెళ్ళగూడెం గ్రామంలో ని రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.అక్కడ ధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేకించిన సాంకేతిక సిబ్బంది చేపట్టనున్న తేమ శాతం నమోదు ప్రక్రియను పరిశీలించారు. యంత్రాల పనితీరును తనిఖీ చేశారు.

## నేడు తాటియకులగూడెం ఫీడర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్: జీలుగుమిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నూతన జాతీయ రహదారి నిర్మాణ పనులలో భాగంగా విద్యుత్ స్తంభాల మార్పు పనుల దృష్ట్యా జీలుగుమిల్లి టౌన్ ఫీడర్, తాటియకులగూడెం ఫీడర్ నందు గురువారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు జంగారెడ్డి గూడెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్అహ్మద్ ఖాన్ తెలిపారు. కావున వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## 14 వరకు ఉదయ కాలపు కూడికలు



పాలకొల్లు,మేజర్ న్యూస్: స్థానిక బెత్లెహంపేట నందుగల క్రీస్తు సంఘం ఆవరణలో ఈ నెల 14వ తేదీ వరకు ఉదయకాలపు కూడికలు నిర్వహిస్తున్నట్లు పాస్టర్ ససమండ ఎబినేజర్ తెలిపారు, విశ్వాసులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# 298 చేనేత కుటుంబాలకు తుఫాన్ సాయం



యలమంచిలి,మేజర్ న్యూస్ : మంత్రి రామానాయుడు ఆదేశాలతో పాలకొల్లు మండలం దగ్గులూరు, వాలమర్రు, ఉల్లంపర్రు గ్రామాల్లో తుఫాన్‌తో నష్టపోయిన 298 చేనేత కుటుంబాలకు కూటమి నాయకులు సాయం అందించారు. మంత్రి రామానాయుడు ఆదేశాలతో ప్రతి కుటుంబానికి 50 కేజీల బియ్యం, 5 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధితో పాటు అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా మంత్రి రామానాయుడు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్య ంగా తుఫాన్‌లో నష్టపోయిన చేనేత కార్మికులతోపాటు మత్స్యకార కుటుం బాలను కుటుంబాలను ఆదుకునేలా పెద్ద ఎత్తున సాయంఅందిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన నాయకులు,ఎమ్మార్వో ఎడ్ల దుర్గా కిషోర్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, సర్పంచ్ రాపాక కరుణాకర్, సర్పంచ్ కవురు భాస్కర్ బాబు,పాముల రజనీ కుమార్, కౌరు సందీప్ కుమార్,తమ్మినేడి చంద్రశేఖర్,రాపాక దేవిద్రాజు, తమ్మినీడి సాయి,తమ్మిని డి రాజేష్,కుడక వెంకటేశ్వరరావు,ఉద్ద రాజు రామ కృష్ణంరాజు రాజు, వాన కోటేశ్వర రావు, తమ్మ నరసింహారావు, బందారు శ్రీనివాసు, సాల ఉదయ మణికంఠ, బందారు ఆదిలక్ష్మి, పాసర్ల సింహాచలం,రావాడ వెంకటేశ్వరరావు, రండి రమణ, బొడ్డు శ్రీనివాసరావు, మద్దు సత్యనారాయణ, మద్దు వాసు, సురేంద్ర, రాయి ప్రసాద్, అందే కోటి వీరభద్రం ఇంటి శ్రీరాముడు, కలిదిండి రామచంద్ర రాజు రాపాక విజయరత్నం గ్రామ ప్రజలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు




నరసాపురం, మేజర్ న్యూస్ : కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని నరసాపురం ప్రాంతంలోని శివాలయాల్లో బుధవారం తెల్లవారు జాము నుండి పుణ్యస్నానాలు ఆచరించారు. స్థానిక వాళ్ళందల రేవులోని వందల మంది భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని లక్ష్మణే శ్వరంలో చారిత్రక నేపథ్యం కలిగిన శివాలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాజులు లంక సమీపంలోని వశిష్ట గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం ఆలయంలో పూజలు చేశారు. పరిసర ప్రాంత గ్రామాలు నుండి పెద్ద ఎత్తున భక్తులు ఈ ఆలయానికి చేరుకున్నారు. పట్టణంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత రాజగోపాల స్వామి(పెళ్లిళ్ల గుడి) దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో 1000 మంది దంపతులు పాల్గొని ఉచిత సామూహిక శ్రీ రమా సత్యనారాయణ వ్రతము నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ ఈవో కె.రామచంద్ర రావు,చైర్మన్ రామవరపు శ్రీరామ్ పర్యవేక్షించారు. పెద్ద ఎత్తున భక్తులు రావడంతో స్టీమర్ రోడ్‌లో వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించింది.

## వైసిపి జిల్లా ఇన్చార్జ్ కంభం విజయ రాజును పరామర్శించిన నేతలు



జంగారెడ్డిగూడెం / ఏలూరు,మేజర్ న్యూస్ : వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయ రాజును ఏలూరులో బుధవారం వైయస్సార్‌సిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కుక్కల ధర్మరాజు, జంగారెడ్డిగూడెం టౌన్ ప్రధాన కార్యదర్శి చిత్తపురి శేఖర్, టౌన్ కార్యదర్శి గుబ్బల వెంకటేశ్వర రావు,యువ నాయకులు మహమ్మద్ ఉమర్ షరీఫ్,తనచర్ల గణపతి,కోరుమిల్లి హేమంత్, తదితరులు కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు.

## సొసైటీల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

- వ్యవసాయ శాఖ అధికారి గంగాధర్



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ : మండలంలో జీలుగుమిల్లి ములగలంపల్లి సొసైటీల వద్ద, కామయ్యపాలెంలో డీసీఎంఎస్ కార్యాలయం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి కె.గంగాధర్ తెలిపారు.బుధవారం తాటియాకులగూడెం, మడకం వారిగూడెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో గంగాధర్ మాట్లాడుతూ వారంలో మంగళ, బుధవారాల్లో నాలుగు గ్రామాల చొప్పున పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులతో మాట్లాడి పంటలపై వచ్చే చీడపీడలను తెలుసుకొని వారికి కావలసిన సూచన సలహాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కోతలు ప్రారంభమయ్యాయని ధాన్యం కొనుగోలు సంబంధించి జీలుగుమిల్లి సొసైటీ, ములగలంపల్లి సొసైటీ, కామయ్యపాలెం డిసిఎంఎస్ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం 2,450 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాటాలకుగూడెం సర్పంచ్ వనమా రాంబాబు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు రాయి సుబ్బారావు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# దేశ భద్రత విషయంలో రాజీపడని బిజెపి

### – జూబ్లీహిల్స్‌లో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ఎన్నికల ప్రచారం



**హైదరాబాద్/భీమవరం,మేజర్‌న్యూస్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం ఎపి బిజెపి నేతలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులు అందరినీ కలసి బిజెపి అభ్యర్థికి ఓటెయ్యాలనికోరారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్‌లో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ దేశభద్రత విషయంలో బిజెపి ఎప్పుడూ రాజీపడదు అన్నారు. ఇటీవల ఆపరేషన్ సింధూర్ వంటి చర్యల ద్వారా శత్రు దేశాలు గడగడలాడాయని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమపథకాల గురించి అవిప్రజలకుఎలా చేరుతున్నాయో వివరించారు. బిజెపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి వెంట ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, మాజీ ఎమ్మెల్యే డా.ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్, ఎపి బిజెపి ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు,మీడియా సహకారంతోనే సహాయక చర్యలు

### –తాహసిల్దార్ ఎస్.కె లతీఫ్ ఫాషా



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ప్రజలు ,మీడియా సహకారంతోనే మొంథా తుఫాన్ సహాయక చర్యలు ఫలప్రదం అయిందని తహసిల్దార్ ఎస్.కె లతీఫ్ పాషా పేర్కొన్నారు. ఇటీవల మొంథా తుఫాన్‌కు జిల్లాలో ముదినేపల్లి మండలం తాహసిల్దార్ ఎస్కే లతీఫ్ పాషా అందించిన సేవలను ప్రశంసిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన సైక్లోన్ మొంథా తుఫాన్ ఫైటర్ గౌరవప్రదమైన అవార్డును పురస్కరిస్తూ మండల రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ముదినేపల్లి మండల టిడిపి అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి ఆదేశాల మేరకు పార్టీ నాయకుడు , కార్యకర్తలు తాహసిల్దార్ ను శాలువాలతో కప్పి పూలదండలతో ముంచెత్తారు. మండల ప్రజల సహకారంతో సహాయక చర్యలు సమర్ధవంతంగా చేయగలిగినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి బొంగు రవికుమార్ , పెదపాలపర్రు సర్పంచ్ గంటా రాకేష్ కుమార్ , గన్నమనేని శివ , మాడపాటి హేమంత్ , పుట్టి లక్ష్మణస్వామి , తదితర నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియామక పత్రాలు అందుకున్న ఐవిఎఫ్ కార్యవర్గ సభ్యులు







**విజయవాడ/క్రైకరం,మేజర్‌న్యూస్ :** ఐవిఎఫ్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వారి నూతన కార్యవర్గ నియామక సమావేశం విజయవాడ ఏసీ ఫంక్షన్ హాల్ నందు కార్యవర్గ సభ్యుల సమక్షంలో వారి నియామకం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గొంట్ల రామ్మోహన్ రావు సభా కార్యక్రమాన్ని నిర్వహించగా రాష్ట్ర నూతన అధ్యక్షులుగా కోనా శ్రీనివాస్ రావు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కోఆర్డినేటర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,వైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోన శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యతను చాటేందుకు ఆర్యవైశ్యుల గౌరవాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకు వెళ్లేందుకు ఆంధ్రదేశంలో ఐవిఎఫ్ కార్యక్రమాలు చురుకుగా చేసి ఐవిఎఫ్ చేస్తామని తెలిపారు. ముఖ్య అతిథి ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఐవీఎఫ్ కార్యక్రమాలు 23 రాష్ట్రాల్లో విస్తృతంగా జరుగుతున్నాయని ఈ ఐవిఎఫ్ ఇది అంతర్జాతీయ స్థాయిలో గొప్పగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈనాడు పెద్దపెద్దపదవులలో ఆర్యవైశ్యులు రాణించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా నేను మీ అందరికీ అండగా ఉండి మీకు సహాయపడతానని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్యవైశ్యుల పట్ల ఎంతో ఆదరణ చూపిస్తున్నారని అందరు కూడా తమ తమ వ్యాపారాలకు సంబంధించిన ఇబ్బందులు అయినా ఎలాంటి సమస్యనైనా చెప్పి దాన్ని పరిష్కారం మార్గంలో నేను కృషి చేస్తానని చెప్పారు.ఈ సందర్భంగా అనేకమంది కార్యవర్గ సభ్యులను మహిళా విభాగం సభ్యులను యువజన విభాగం సభ్యులను ఉద్దేశించి మాట్లాడిన కోనా శ్రీనివాస రావు కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.

# ఫుట్ బాల్ క్రీడలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన తాడువాయి విద్యార్థులు



**జంగారెడ్డిగూడెం ,మేజర్‌న్యూస్ :** ఫుట్ బాల్ ఆటలో రాష్ట్ర స్థాయికి మండలంలోని తాడువాయి జడ్పీ హైస్కూల్ విద్యా ర్థులు ఎంపికయ్యారు. ఈనెల 4వ తేదీన దేవరపల్లిలో జరిగిన జిల్లా స్థాయిఫుట్‌బాల్ సెలక్షన్‌లోతాడువాయివిద్యార్థులు అత్యుత్తమమైన ప్రదర్శనతో అండర్ 14 గర్ల్స్ , బాయ్స్ విభాగంలో జె.కీర్తన,కె. కార్తీక్ అదే విధంగా అండర్ 17గర్ల్స్, బాయ్స్ విభాగంలో వి.లక్ష్మి ప్రియ,జె.ఈశ్వర్ రాష్ట స్థాయి పోటీలకు ఎంపిక అవ్వటం జరిగింది.

వీరు ఈ నెల 19 నుండి 21వ తేదీ వరకు అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొనడం జరుగుతుంది.ఎంపికైన విద్యార్థులను హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌విఎల్ నరసమాంబ,పాఠశాల కమిటీ చైర్మన్ జల్లి వీర్రాజు బుధవారం అభినందించారు.ఉపాధ్యాయ బృందం,గ్రామ పెద్దలు ఎంపికైన విద్యార్థులను శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్.నాగేంద్రబాబులను అభినందించారు.

# ఏలూరులో ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

### – పాల్గొన్న ఎమ్మెల్యే చంటి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్,ఎస్పి








**ఏలూరు,మేజర్‌న్యూస్:** జర్నలిస్టులు తమ వృత్తి ధర్మం చిత్త శుద్ధితో నిర్వహించడం తోపాటు సేవా తత్పరత కలిగి ఉండటం గొప్ప విషయం అని ఈ సందర్భంగా ఏపీ డబ్ల్యూ జె ఎఫ్ నాయకత్వం అభినంద నీయులని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రశంసించ్చారు.ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపి డబ్ల్యూ జె ఎఫ్) 19వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం కేంద్రం ఏలూరు లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే బడేటి చంటి,ఏఎంసీ చైర్మన్ మావుళ్ళ పల్లి పార్థసారథి,ఇలా చైర్మన్ పి.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దొండ పాడులోని బదీరుల పాటశాలలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదరు ృజబీర్, వై.వి.హరీష్ అధ్యక్షతన దాతల సహకారంతో కొందరు విద్యార్థులకు వినికిడి పరికరాలు ఎమ్మెల్యే అందజేశారు. అలాగే నిత్యవసర సరుకులతో పాటు విద్యార్థులకు ఆట వస్తువులను కూడా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ జర్నలిస్ట్ సేవా గుణాన్ని కొనియాడారు.అనంతరం ఏలూరు జిల్లా కలెక్టర్ చలివితోపాటు జిల్లా ఎస్పీ శివ ప్రతాప్ కిషోర్‌ను కార్యాలయంలో కలిసి అభినందన జ్ఞాపక యూనియన్ సభ్యులు అందజేశారు.

– రూ.50వేలు విరాళం ఇచ్చిన మిల్లు బాబు

–కార్యక్రమంలోభాగంగా దెందులూరు నియోజక వర్గం నాయకులు ఆళ్ల సతీష్ (మిల్లుబాబు) బదీరుల పాఠశాలకు రూ.50వేలు విరాళం అందించారు. పిల్లలకు స్వీట్స్‌పంపిణీచేశారు.పాటశాల నిర్వాహకులు దాతకు ఏపీ డబ్ల్యూజెఎఫ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఫెడరేషన్ నాయకులు కలెక్టర్,ఎస్‌పిని కలిసి తమసంఘంకార్యకలాపాలు వివరించి బొకే, మెమేంటో ఇవ్వగావారు శుభాకాంక్షలు తెలిపారు. ఫెడరేషన్ కార్యకాలాపాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్‌నాయకులు కె.బాలశౌరి మాట్లాడుతూ గత 19సంవత్సరాల క్రితం హైదరాబాదులో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ఈ సంఘాన్ని ప్రారంభించారని, వేలాదిగా హాజరైన జర్నలిస్టులను ఉద్దేశించిఈ సంఘంలో ఎంతమంది ఉన్నారా?అనిఆయన ఆశ్చర్యపోయారని తెలిపారు.

జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలోమిల్టన్ ,ప్రతాప్, శ్రీనివాసరావు సత్యనారాయణ, చింతలపూడినియోజక వర్గం అధ్యక్షులు అధ్యక్షులు కె.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.